# INDIAN INSTITUTE OF MANAGEMENT AND COMMERCE



Applied Knowledge Leads to Growth
IIMC
Estd : 1973

(Internal Quality Assurance Cell)
(RE-ACCREDITED BY NAAC WITH A+ GRADE)
An ISO 9001 : 2015 Certified College

IIMC 51st Year
1973-2024

## ANALOG IAS ACADEMY

## Ashoka School of Business

Jointly organise

ANALOG IAS ACADEMY

asb ashoka school of business

# BUDGET KNOWLEDGE TEST

**Date: 08.08.2024 @ 2.00 p.m. Time Duration: 1 hour**

**Venue :**

**INDIAN INSTITUTE OF MANAGEMENT & COMMERCE**

**# 6-1-91, Adj. to Telephone Bhavan and Bajaj Electronics, Khairatabad, Hyderabad**




**Objectives:** To get acquainted with the highlights of Union Budget 2024-25.
**Outcome:** Students gain knowledge on features of budget and major changes introduced in the personal Income Tax structure in the country.

**NO REGISTRATION FEE**

**Features:**

- First-come First-served basis
- Eligibility: All U.G & P.G Students
- Test includes 100 MCQs- Objective type on features of Union Budget 2024-25

**Fabulous Prizes:**
First Topper – Rs.3,500/-
Second Topper – Rs.2,500/-
Third Topper – Rs.1,500/-
5 Consolation Prizes of Rs.500/- each

**Spot Registrations start from 12.30 p.m.**

**For Further Details Contact:**
1.Dr.K.Sri Hari – 9440147113
2.Smt.S.Anitha – 9533717006
3.Sri T.Srinivas – 9848057951
4.Smt.R.Shital – 9703476767
5.Lt.N.B.Vasanth Kumar - 99493467893
6. P.A. Dileep Kumar - 9502271736

## నమస్తే తెలంగాణ

# నేడు ఐఐఎంసీలో బడ్జెట్ నాలెడ్జ్ టెస్ట్

ఖైరతాబాద్, ఆగస్టు 7 : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కామర్స్, అనలాగ్ ఐఏఎస్ అకాడమీ, అశోకా స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్తాధ్వర్యంలో నేడు కళాశాలలో 'బడ్జెట్ నాలెడ్జ్ టెస్ట్' నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ ఓ ప్రకటనలో తెలిపారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌పై అవగాహన పెంపొందించుకునేందుకు ఈ టెస్ట్ దోహదపడుతుందన్నారు. లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాలలో మధ్యాహ్నం 2గంటలకు పరీక్ష మొదలవుతుందని, వంద ప్రశ్నలతో కూడిన ఈ పరీక్ష సమయం గంట ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను అదే రోజు మధ్యాహ్నం 12గంటలకు ప్రారంభవుతుందని, డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు పాలుపంచుకోవచ్చని, ఎలాంటి ప్రవేశ రుసుము తీసుకోమన్నారు.

08/08/2024 | Hyderabad | Page : 9
Source : https://epaper.ntnews.com/

## సాక్షి

# నేడు ఐఐఎంసీలో బడ్జెట్‌పై నాలెడ్జ్ టెస్ట్

ఖైరతాబాద్: ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్(ఐఐఎంసీ) డిగ్రీ కళాశాల, అనలాగ్ ఐఏఎస్ అకాడమీ, అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్త ఆధ్వర్యంలో బడ్జెట్ నాలెడ్జ్ టెస్ట్‌ను గురువారం మధ్యాహ్నం 2గంటలకు లక్డీకాపూల్‌లోని ఐఐఎంసీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కూర రఘువీర్ తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌పై అవగాహన పెంపొందించడానికి నాలెడ్జ్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు పోటీలో పాల్గొనవచ్చని, విజేతలకు నగదు బహుమతులు కూడా అందజేస్తామని తెలిపారు.

08/08/2024 | Hyderabad(Khairtabad) | Page : 9
Source : https://epaper.sakshi.com/

## ఈనాడు

epaper.eenadu.net

# ఐఐఎంసీలో బడ్జెట్ నాలెడ్జ్ టెస్ట్ నేడు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల, అనలాగ్ ఐఏఎస్ అకాడమీ, అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్తంగా 'బడ్జెట్ నాలెడ్జ్ టెస్ట్' నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రఘువీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8న గురువారం మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష లక్డీకాపూల్‌లోని కళాశాలలో జరుగుతుంది. 2024-25 కేంద్ర బడ్జెట్‌పై యువత అవగాహన పెంపొందించుకోవడంకోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలో డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని చెప్పారు.

Date : 08/08/2024 EditionName : TELANGANA( HYDERABAD )
PageNo : 08

సాక్షి

# టాలెంట్ టెస్టులతో నైపుణ్యత పెంపు



చెక్కులను అందచేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ తదితరులు

ఖైరతాబాద్: కేంద్ర బడ్జెట్‌పై టాలెంట్ టెస్టులు నిర్వహించడం వల్ల నైపుణ్యత పెరిగి, విద్యార్థుల్లో దేశ ఆర్థిక స్థితిగతులపై అవగాహన కలుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ అన్నారు. ఐఐఎంసీ కళాశాలలో గురువారం బడ్జెట్ నాలెడ్జ్ టెస్ట్‌లో నగరంలోని 50 కళాశాలలకు చెందిన 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నాలెడ్జ్ టెస్ట్‌లో పాల్గొన్నారు. ప్రతీ సంవత్సరం కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌పై పరీక్షను నిర్వహిస్తు వస్తున్నామని ప్రిన్సిపాల్ కూర రఘువీర్ తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత ఆర్థికపరమైన విషయాలపై అవగాహన కల్పించడం కూడా ముఖ్యఉద్దేశమని తెలిపారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల, అనలాగ్ ఐఏఎస్ అకాడమీ,, అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్తంగా నిర్వహించిన టెస్ట్‌లో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

09/08/2024 | Hyderabad(Khairtabad) | Page : 13
Source : https://epaper.sakshi.com/

నమస్తే తెలంగాణ

# ఉత్సాహంగా బడ్జెట్ నాలెడ్జ్ టెస్ట్



బహుమతులు పొందిన విద్యార్థులు

ఖైరతాబాద్, ఆగస్టు 8 : ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల, అనలాల్ ఐఏఎస్ అకాడమీ, అశోక్ స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం బడ్జెట్‌పై నాలెడ్జ్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కూర రఘువీర్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌పై టెస్ట్ నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఆర్థిక విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు. అనంతరం మొదటి బహుమతి శ్రీకాంత్(ప్రభుత్వ కళాశాల, ఖైరతాబాద్)కు రూ.3,500 నగదు, రెండో బహుమతి కల్యాణ్‌రాజ్(నిజాం కళాశాల)కు రూ. 2,500, తృతీయ బహుమతి ప్రాచి గోయల్(అవినాశ్ కాలేజ్ ఆఫ్ కామర్స్)కు రూ. 1,500 నగదు అందజేశారు. పలువురికి ప్రోత్సాహక బహుతులు ఇచ్చారు.

09/08/2024 | Hyderabad | Page : 9
Source : https://epaper.ntnews.com/

ఈనాడు
epaper.eenadu.net

# కేంద్ర బడ్జెట్‌పై అవగాహన పరీక్ష



బహుమతులు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌పై డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థుల్లో పరిజ్ఞానం పరీక్షించేందుకు నిర్వహించిన 'బడ్జెట్ నాలెడ్జ్ టెస్ట్'లో 50 కళాశాలల నుంచి దాదాపు 400 మంది పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. గురువారం లక్డీకాపూల్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) డిగ్రీ కళాశాల, అనలాగ్ ఐఏఎస్ అకాడమి, అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ సంయుక్తంగా ఈ పరీక్ష నిర్వహించాయి. ఉత్తమ మార్కులు పొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

Date : 09/08/2024 EditionName : TELANGANA( HYDERABAD ) PageNo : 08

# బడ్జెట్ టాలెంట్ పరీక్షకు 400 మంది హాజరు



విజేతలతో ఐఐఎంసీ కళాశాల ప్రతినిధులు

ఖైరతాబాద్, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బడ్జెట్ 2024-25పై నిర్వహించిన బడ్జెట్ టాలెంట్ పరీక్షకు మంచి స్పందన లభించింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ) కళాశాల ఆధ్వర్యంలో అనలాగ్ ఐఏఎస్ అకాడమీ, అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ సహకారంతో నిర్వహించిన ఈ పరీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా 50 కళాశాలల నుంచి డిగ్రీ, పీజీ చదువుతున్న 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. విజేతలుగా నిలిచిన ముగ్గురికి నగదు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి న్యూ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థి శ్రీకాంత్, రెండవ బహుమతి నిజాం కళాశాలకు చెందిన కళ్యాణ్ రాజ్, మూడో బహుమతి అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌కు చెందిన విద్యార్థి ప్రాచి గోయల్ గెలుచుకున్నారు. మరో ఐదుగురికి ప్రోత్సాహక బహుమతులను కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ అందజేశారు. బడ్జెట్ గురించి తెలుసుకోవాలనే ఆసక్తి పెంపొందించేందుకు, విద్యార్థుల్లో వ్యక్తిగత, ఆర్థికపరమైన విషయాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతియేటా బడ్జెట్ టాలెంట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విజయక్రాంతి
VOICE OF TELANGANA



బహుమతులు పొందిన విద్యార్థులతో నిర్వాహకులు

# కేంద్ర బడ్జెట్‌పై నాలెడ్జ్ టెస్ట్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 8 (విజయక్రాంతి): లక్డీకాపూల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల, అనలాగ్ ఐఏఎస్ అకాడమీ, అశోక స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో గురువారం బడ్జెట్ నాలెడ్జ్ టెస్ట్‌ను నిర్వహించారు. కేంద్రం ప్రవేశపెట్టిన 2024–25 బడ్జెట్‌పై విద్యార్థులందరూ అవగాహన పెంపొందించుకునేలా కార్యక్రమం ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 కళాశాలల నుంచి 400 మంది డిగ్రీ, పీజీ స్థాయి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌పై పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. మొదటి బహుమతి శ్రీకాంత్ (న్యూ గవర్నమెంట్ స్కూల్, ఖైరతాబాద్) రూ.3,500, రెండో బహుమతి కళ్యాణ్‌రాజ్ (నిజాం కళాశాల) రూ. 2,500, మూడో బహుమతి ప్రాచి గోయల్ (అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్) రూ.1,500 గెలుచుకున్నారు. వీరితో పాటు మొత్తం 8 మంది విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.